సులువైన తెలుగు భాషలో "స్వయం ఉపాధి"తో స్థిరపడాలనుకునే వారికి ఉపకరించే డిటిపి గైడ్

ప్రైస్రైజ్ ఫోటోషాప్ టెక్నిక్స్‌తో అతిసులువైన భాషతో రూపొందించిన "మ్యాజిక్ ఫోటోషాప్" - పుస్తకం కూడా లభిస్తుంది.

## ఫోటోషాప్
## పేజిమేకర్
## తెలుగు టైపింగ్
## ప్రాక్టిస్ షీట్స్(కీషీట్స్)

# డిటిపి



నల్లా సాయి రెడ్డి

# స్వయం ఉపాధి స్వాగతం పలుకుతుంది

" ప్రస్తుతం ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా రంగాలు వాయు వేగంతో విస్తరించబడుతున్నాయి. యువత కూడా నిరుద్యోగ సమస్యతో అవకాశాలవైపుకి పరుగులు తీస్తున్నారు. ఇవి రెండు శుభపరిణామాలే.."ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. ఆలోచించి చూడండి..స్వయం ఉపాధితో నిరుద్యోగ యువత మరో నిరుద్యోగికి పని కల్పించవచ్చు. పబ్లిషింగ్ రంగంలో డి.టి.పి ఆపరేటర్లదే మూలకృషి. రాత ప్రతి శాశ్వితంగా ఉండాలంటే... 1. ప్రింట్ పబ్లిష్, 2. ఆన్‌లైన్ పబ్లిష్ రెండూ మార్గాలే. ఆలోచన వ్రాతలోకి మారాలంటే రచయిత మూలమైతే, రచయిత భావాలను ప్రజల్లోకి తీసుకురావడానికి, పుస్తక రూపంలోకి మారాలంటే మధ్య వారధి మాత్రం డి.టి.పి ఆపరేటర్లదే. అతి తక్కువ మూలధనంతో ప్రారంభించగల వ్యాపారం ఇదే.

ఏదేమైనా...వచ్చే పదేళ్ళలో ప్రింటింగ్‌లో అవకాశాలు మందగించ బోతున్నప్పుడు..మునగబోయే బోటు ఎక్కడం ఎందుకనేటువంటి అనుమానం వచ్చే తీరుతుంది కదా..? అవును.,పుస్తకం అనేది మ్యూజియంలోకి చేర్చాల్సిన సందర్భం...రానే రావొచ్చేమో...! ప్రింట్ - ఎలక్ట్రాన్ మీడియా రంగంలో రాబోయే రోజుల్లో ..ఇంక పెరుగుతాయి..కదా! ఆన్‌లైన్‌లోకి బుక్ చేరాలంటే మూలం మాత్రం డి.టి.పి ఆపరేటర్లదే.ఇవే గాక..

- ఆల్బమ్ మేకింగ్
- బుక్ లేఔట్స్
- క్రియేషన్స్
- డిజైన్డ్ బ్యాగ్రౌండ్స్
- ఇ - బుక్స్
- ఫ్రేమ్స్ డిజైనింగ్
- గ్రాఫిక్స్ ( ఇమేజ్ )
- హైలైట్ బ్యాగ్రౌండ్స్
- ఐడీ కార్డ్స్
- జువెల్లరీ ఎఫెక్ట్స్
- కంపోజింగ్స్
- లైన్ ఆర్ట్స్
- మల్టీకలర్ కవర్‌పేజీ
- నాన్ బ్యాక్‌డ్రాప్
- ఓవర్ షేడ్ / లైట్
- ప్రింటింగ్ కవర్ లేబుల్స్....ఇలా ఎన్నెన్నో రంగాల్లో డి.టి.పి ఉపయోగాలు ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని..అందరికి చదవడానికి వీలు కల్పించడానికి సాధ్యమైనంత సులభంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అందించిన తెలుగు విభాగం ఇది.

క్రితం నేను అందించిన " మ్యాజిక్ ఫోటోషాప్" మాదిరిగానే దీనిలో కూడా సులభమైన తెలుగు పదాలను, సాంకేతిక పదాలు ( టెక్నికల్ వర్డ్స్ ) మినహా, అందించే ప్రయత్నం చేశాను..నా ప్రయత్నాన్ని ఆదరిస్తారనీ నమ్మకంతో...దీనిలో సాధ్యమైనంత వరకు హంగులు ఆర్భాటాలు లేకుండా అందించే ప్రయత్నం చేశాను.దీనిలో మొత్తం 3 భాగాలుగా విభజించాను.

1. ఫోటో షాప్ బేస్ నుండి స్టూడియో లెవల్ వర్క్ కోసం
2. పేజీ మేకర్ జిరో నుండి నూరువరకు
3. తెలుగు టైపింగ్ స్కిల్స్

వీటితో సహా..అనుబంధంగా...

తెలుగు ఫాంట్ మోడల్ చార్ట్, సోర్స్ స్టోర్‌లో వివిధ ఫోటోలు, డింగ్‌బిట్ కోడింగ్, కీ- కమాండ్స్, పేపర్ మోడల్ కట్టింగ్స్, ఇంగ్లిష్ కాంప్రెహెన్సివ్ పారాగ్రాఫ్‌తో సహా ఇవ్వడం జరిగింది.

చివరగా మన సామర్థ్యాన్ని అంచనాకు రావడం కొరకు టెస్ట్ ప్రాక్టికల్స్ మూడు విభాగాల కొరకు...ఒక మెగా ప్రాక్టికల్ ప్లాన్, టూల్ యుటిలిటీ కీషీట్స్‌తో సహా... మూడు నెలల పాటు అవిశ్రాంతంగా పడిన శ్రమకు ఫలితమే మీ ముందున్న నా చిరుప్రయత్నం ఆదరిస్తారనే ఆశిస్తూ...మళ్లీ కలుద్దాం..! మీ సలహాలు సూచనలను నా పొరపాట్లు గుర్తుచేసే సద్విమర్షను నాకు మీ ఆశిర్వాదాలుగా అందించండి.

కృతజ్ఞతలు..

మీ...
నల్లా సాయిరెడ్డి ఎమ్.ఎ
రాంపురం - గ్రామం మరియు పోస్ట్
గార్ల - మండలం
ఖమ్మం - జిల్లా
తెలంగాణ రాష్ట్రం
( 30-03-2015 )
E-Mail : wait4urmsg.saireddy@gmail.com

సర్వహక్కులు రచయితవి.

# ఫోటోషాప్ 7.0

# ఫోటోషాప్ విండో లే ఔట్ :

ఫోటోషాప్ విండోలేఔట్‌ను గమనించినట్లయితే ఇది మిగిలినటువంటి సాఫ్ట్‌వేర్ అన్నింటికన్నా వేరుగా ఉంటుంది. ఈ విండోలేఔట్‌లో కొత్తపేజీకి,ఇమేజ్‌కి మరియు సాఫ్ట్‌వేర్ మొత్తానికి ఇలా వేరువేరు స్థాయిల్లో టైటిల్ బార్స్ కనిపిస్తాయి.




## ఫోటోషాప్ విండో ఆప్షన్స్

1.టైటిల్ బార్

2.మెనూ బార్

3.టూల్ సబ్ ఆప్షన్ బార్

4.బ్లాంక్ లేయర్ లేదా ఇమేజ్ లేయర్

5.టూల్ బాక్స్

6.నావిగేటర్

7.కలర్ బాక్స్

8.లేయర్ బాక్స్

9.స్టేటస్ బార్

## 1.టైటిల్ బార్

టైటిల్ బార్ సహాయంతో మనం ఫోటో యొక్క మోడ్‌నూ,
ఫోటో లొకేషన్ హెడ్‌లైన్
సాఫ్ట్‌వేర్/ వ్యూ రేషియోను తెలియజేస్తుంది.

## 2.మెనూ బార్

మెనూవైజ్ ఆప్షన్ లిస్ట్ ద్వారా వర్క్ చేసేందుకు ఉపయోగించే వరుస అమరికనే మెనూ బార్‌గా వ్యవహరిస్తారు.వీటిని గురించి విస్తారంగా తరువాత దశలో నేర్చుకుందాము.

## 3.టూల్ సబ్ ఆప్షన్ బార్

టూల్‌బాక్స్ యందు సెలక్ట్ చేసుకున్నటువంటి టూల్‌కి సంబంధిత సబ్ ఆప్షన్స్‌ను ఈ టూల్ సబ్ ఆప్షన్స్ బార్‌లో ఉంటాయి.

## 4.బ్లాంక్ లేయర్ లేదా ఇమేజ్ లేయర్

గ్రాఫిక్స్ చేయుటకు ఉపయోగించేటువంటి ఖాళీ పేజిని ఆర్ట్ వేయుటకు ముందుండే కాన్వాస్ లాంటిదిగా పరిగణించవచ్చు...బ్యాగ్రౌండ్ ఎడిటింగ్ ఫోటో బ్యాగ్రౌండ్ డిలీట్ మరియు కలర్ ఫిల్లింగ్ కోసం వాడేది బ్లాంక్ లేయర్ కాగా...ఇమేజ్ మోడ్ తెలియజేయునటువంటి లేయర్ మార్పుచేయుటకు తీసుకొన్న లేయర్‌ను ఇమేజ్ లేయర్‌గా పిలుస్తారు.

## 5.టూల్ బాక్స్

ఫోటోగ్రాఫిక్స్ కోసం వాడబడేటువంటి టూల్స్ వరుస అమరికను టూల్‌బాక్స్11+11గా రెండు నిలువు వరుసల్లో ఉంటుంది.ఇందులో కనిపించే టూల్స్‌కన్నా హైడింగ్ టూల్స్ అధికంగా ఉంటాయి.

## 6.నావిగేటర్:

గ్రాఫిక్ కాన్వాస్ కనిపించే స్థలాన్ని మరింత జూమింగ్ లెవల్స్‌తో నిర్థుష్ట ప్రదేశంలో జరుపుటకు వీలుగా ఉండే అమరికనే నావిగేషన్ అంటారు.రెడ్‌కలర్ రెక్టాంగిల్ లాంటి ఆకారం ఇమేజ్‌పై కదలికలను అనుసరించి నావిగేషన్ అయ్యే విధంగా జూమ్ పెంచుటకు లేదా తగ్గించుటకు అవకాశాన్ని కలిగిస్తుంది.

## 7.కలర్ బాక్స్

ఫోటోషాప్‌లో అత్యధికంగా కలర్‌ల వాడకం అవసరం అవుతుందనీ చెప్పవచ్చు. కలర్‌ని షేడింగ్స్‌నూ మధ్య ఉన్నటువంటి తేడాలను బట్టి అక్షరాలనుల లేదా ఫోటో ఫ్రేంలనూ అందంగా అమర్చుకొను దశలో కలర్ షేడింగ్స్ మొత్తం కలర్ బాక్స్‌లో ఐకాన్ బటన్‌ల వలె ఉంటాయి. వీటి సహాయంతో పర్ఫెక్ట్ స్కిన్‌టోన్‌ను గుర్తించి కలర్ బటన్లను తయారుచేసుకోవచ్చు.

## 8.లేయర్ బాక్స్

ఒకే ఫోటోలో ఉండే వివిధ లేయర్లు కలసి పిక్చర్ గ్రాఫిక్స్‌గా మారతాయి. ఇటువంటి గ్రాఫిక్స్ ఫోటోలో ఉండేటు వంటి ఆబ్జెక్టులను ఒకే ఫోటో సెక్షన్‌లుగా పరిగణించేందు అవసరాన్ని అనుసరించి కదలించుటకు ఉపయోగిస్తుంటారు.

## 9.స్టేటస్ బార్

వివిధ టూల్స్ ఉపయోగించేటప్పుడు వచ్చేటు వంటి సూచికలను అనుసరించి సూచనల ద్వారా అప్లయ్ కానటువంటి సమస్యలను సాధించేందుకూ, ప్రస్తుత కర్సర్ స్థితిని గురించి తెలియజేయనది స్టేటస్ బార్‌గా పిలుస్తారు.

# టూల్‌బాక్స్

# టూల్‌బాక్స్

ఫోటోషాప్ టూల్ బాక్స్ నందు మొత్తం టూల్స్ 50+టూల్స్‌ను కలిగి ఉంటాయి..వీటితో పాటుగా టూల్స్‌తో వచ్చే సబ్ ఆప్షన్లను గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది.

## రెక్టాంగ్యులర్ మార్క్యూటూల్ :

ఈ ఆప్షన్ యందు సబ్ ఆప్షన్లు :

1. రెక్టాంగ్యులర్ మార్క్యూటూల్
2. ఎలిప్టికల్ మార్క్యూటూల్
3. సింగిల్ కాలమ్ మార్క్యూటూల్
4. సింగిల్ రో మార్క్యూటూల్

ఈ టూల్ సహాయంతో మొత్తం ఇమేజ్‌లో కావాల్సిన భాగాన్ని చతురస్ర మరియు దీర్ఘచతురస్రాకారాలలోనూ,వృత్తాకారాల్లోనూ సెలక్ట్ చేసుకొని వేరొక చోటకి తరలించవచ్చు.



ప్రక్క చిత్రంలో గ్రూప్‌ఫోటోగా ఉన్న సింగిల్ ఫోటోనుండి వృత్తాకార మరియు చతురస్రాకార భాగాలను తీసుకున్న విధానాన్ని గమనించవచ్చు. ఈ విధంగా టూల్స్‌ను మన వర్క్‌యందు ఉపయోగిస్తాము.



1. సింగిల్ సెలక్షన్
2. యాడ్ సెలక్షన్
3. కట్టింగ్ సెలక్షన్
4. ఓవర్‌ల్యాప్ సెలక్షన్




సెలక్షన్ చేయాల్సిన పార్ట్‌లనూ కూడా నార్మల్ (మనం డ్రాగ్ చేసుకున్న ప్లేస్ వరకు వచ్చే విధంగా), ఫిక్స్‌డ్ ఆస్పరేట్ రేషియో (ఇచ్చిన పొడవు వెడల్పుల నిష్పత్తి ఆధారంగా) మరియు ఫిక్స్‌డ్ సైజ్ (ఇచ్చిన పొడవు వెడల్పుల కొలతలను ఆధారంగా) విధంగా ఉంటాయి. ఇదేగాక ఫేదర్ ఇవ్వడం వల్ల షార్ప్ ఎడ్జెస్ కాకుండా బ్లర్ ఎడ్జెస్ కట్టింగ్‌గా మార్చుకోవచ్చు.

## మూవ్ టూల్ :

రెక్టాంగ్యులర్ మార్క్యూటూల్ మరియు సబ్ టూల్స్‌తో సెలక్ట్ చేయబడినటువంటి క్యాన్వాస్ లేయర్‌ను కదిలించడానికి మరియు స్థానాన్ని మార్చి అమర్చుటకూ ఉపయోగపడతాయి.లేయర్ అరేంజ్‌మెంట్‌లో మూవ్ టూల్ యొక్క ఉపయోగం తెలుస్తుంది.

**లాసో టూల్ :** ఈ టూల్ యొక్క సబ్ ఆప్షన్ టూల్స్ 3.

1.లాసోటూల్

2.పాలీగాన్ లాసోటూల్

3.మ్యాగ్నెటిక్ లాసోటూల్




ఈ టూల్స్ సహాయంతో బాటూ 1.సింగిల్ సెలక్షన్ 2.యాడ్ సెలక్షన్ 3.కట్టింగ్ సెలక్షన్ 4.ఓవర్‌ల్యాప్ సెలక్షన్స్ వస్తాయి.వీటి సహాయంతో సెలక్ట్ చేయాల్సిన పార్ట్‌ను యాడ్ చేయుటకూ..కట్ చేయుటకు తేలిగ్గా ఉంటుంది.లాసోటూల్‌తో పనిచేయుటకు ఫోటో ఔట్‌లైన్ వెంట ఫ్రీహాండ్ సెలక్ట్ చేయాల్సి వస్తుంది.పాలీగోనల్ లాసోటూల్ సహాయంతో స్ట్రేట్‌లైన్ త్రెడ్ కట్టింగ్ (స్టిచ్) చేయాలి.మ్యాగ్నెటిక్ లాసోటూల్ సహాయంతో వర్క్ చేయునపుడు డార్క్ ఎడ్జ్ దిశగా సెలక్ట్ సాగుతుంది.





## మ్యాజిక్ వాండ్ టూల్ :





పై చిత్రంలో గమనించిన విధంగా మొదటి ఫోటోలో గల మేఘాలలో చూడటానికి ఒకే విధంగా కనిపిస్తున్నా స్కైబ్లూ కలర్‌లోనే కొద్దిపాటి తేడాను మనం గమనించలేని లో-ఫ్రీక్వెన్సీలో కలిగిన మార్పులు వరుసగా గమనించవచ్చు.దీని సహాయంతో రీ కలరింగ్ సెలక్ట్ చేయడానికి మోనోకలర్‌లో ఉండిన చిన్నచిన్న మార్పులను టోలరెన్స్ వాల్యూలను పెంచడం ద్వారా హై-ఫ్రీక్వెన్స్ కలర్‌నూ..వాల్యూలను తగ్గించుట ద్వారా లో ఫ్రీక్వెన్స్ కలర్‌లనూ అతి తేలికగా గుర్తించుటకు వీలు కలుగుతుంది.

## క్రాప్ టూల్ :

ఈ టూల్ సహాయంతో ఇమేజ్‌లోని కొద్దిప్రాంతాన్ని లేదా మొత్తం ఇమేజ్ భాగాన్ని ప్రింటింగ్ కొరకు ఇచ్చిన కొలతల్లో ఫిట్ అయ్యేవిధంగా సరిచేసుకుంటుంది. ఈ విధంగా ఇచ్చిన కొలతల్లో ఉన్న ప్రాంతం మినహా తొలగించిన భాగాలను నెగిటివ్ షేడ్‌లోకి తీసుకుంటుంది. ఉదా: పాస్‌పోర్ట్ ఫోటోను కత్తిరించుట.











1వ,ఫోటోలో ఉన్న విధంగా వేరే సందర్భాల్లో దిగిన ఫోటోలను పాస్‌పోర్ట్‌సైజ్‌లుగానూ..లేదా కార్డ్ సైజుల్లోనూ మార్చాల్సిన సమయం ఎదురైనపుడు ఫోటో ఎత్తు వెడల్పులనూ ఇవ్వడం ద్వారా రెజల్యూషన్ వాల్యూలను అప్లై చేసే విధమైన విలువలు ఇచ్చి ఇమేజ్ పై డ్రాగ్ చేయడం ద్వారా ఫోటో కొలతల్లో వచ్చే పార్ట్ మినహా ఫేడ్ పార్ట్ మార్కింగ్ వస్తుంది(2వ,ఫోటోలో). ఇదే ఇమేజ్‌ని పాస్‌పోర్ట్ ఫోటోగా మార్చడానికి ఉపయోగిస్తారు.(3వ,ఫోటో)

## స్లైస్ టూల్ :



ఈ టూల్‌ను యాడ్ఆన్‌టూల్‌గా పరిగణించవచ్చు ...ఎందువలనంటే ఎడోబ్ సాఫ్ట్‌వేర్స్ వారు ఫోటోషాప్ లాంటి వేరొక అప్లికేషన్ ప్రొవైడింగ్‌గా ఫోటోషాప్‌తో పాటు ఇన్‌స్టాల్ అప్లికేషన్‌గా వస్తుంది అదే “ఇమేజ్ రెడీ..” అయితే ఇది ఫోటో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/DTP+Guide+Book**

* * *